# నవతరం

## తెలంగాణ రౌండప్

బుధవారం 01 ఫిబ్రవరి 2023 పేజీలు 6

## ఇండియాలో ఇజ్రాయేలీయులు ప్రత్యక్షం

- అతి ప్రాచీన కాలం నాటి పద్ధతి
- చనిపోయిన తర్వాత శవంగా కాదు మనిషిగానే చూడాలనే యూదుల సంప్రదాయం
- ఆశ్చర్యచకితులవుతున్న ప్రజలు



వివరాలు 4లో



## అంబరాన్నంటిన హార్ట్ ఫుల్‌నెస్ వార్షిక వేడుకలు

- కెనడా,టోరంటోలో తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలతో సంబరాలు
- 1000 మంది కి పైగా పాల్గొన్న ప్రవాస భారతీయులు

2

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్, కోటకట్ట, ఏరియా నందు సుమారు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ. డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన... తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కొనియాడారు.

వివరాలు 3లో




కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం సర్వే నెంబర్ 79 మెట్టుఖాన్ గూడ లో ఉన్న ప్రభుత్వ భూములకి రక్షణ కరువైందని చెప్పుకోవచ్చు , ప్రభుత్వ పాఠశాల వెనక వున్న ప్రభుత్వ భూములు మాయం చేసే పనిలో నిమగ్నమయ్యారు కొందరు కబ్జాదారులు.ఈ భూములపై కొందరు అక్రమార్కుల కన్ను పడింది. దీంతో గత కొన్ని సంవత్సరాల నుండి ఎలాగోలా ఈ భూములను కబళించివేయాలనే పన్నాగం పన్నారు. దాంతో ఏం చేయాలో తెలియక గమ్మున ఉన్న వీరికి కొందరు అవినీతి అధికారులు తోడు కావటంతో గత సంవత్సర కాలం నుండి రెచ్చిపోయిన ఈ కబ్జాదారులు ఎన్నో ప్లాట్ లు అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఈ కబ్జా భాగోతంలో ఎవరెవరున్నారు. ఎంత మేర ప్రభుత్వ భూమిని మాయం చేశారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్ ఈ భూమిని సందర్శించారా...? లేదా...?? అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది.ఈ కబ్జా భూమిపై 'నవతరం ప్రత్యేక కథనం' మీ ముందుకు...

2లో...

# మెట్టుఖాన్ గూడలో భూ కబ్జా..!





- సర్వే నెంబర్ 79 లో ప్రభుత్వ భూమి మాయం
- గాజులరామారంలో రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు
- లక్షల్లో దండుకుంటున్న 'ఓ ముఠా'
- తెర వెనక ఉండి నడిపిపిస్తున్న ఓ అవినీతి అధికారి
- గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణాలు
- ప్రభుత్వ భూమి అని తెలిసినా చర్యలు శూన్యం
- పట్టపగలే అక్రమ నిర్మాణాలు
- కిందిస్థాయి రెవెన్యూ అధికారుల వాటా ఎంత?
- ఎవరైనా అటువైపు వెళ్తే... కబ్జా ముఠా బెదిరింపులు
- అక్రమ నిర్మాణాలు కూల్చి ప్రభుత్వ భూములు కాపాడాలంటున్న ప్రజలు
- ధర్నాకు సిద్ధమంటున్నా ప్రతిపక్షాలు
- కొత్తగా వచ్చిన కలెక్టర్ ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి

# అంబరాన్నంటిన హార్ట్ ఫుల్ నెస్ వార్షిక వేడుకలు



**టొరంటో / కెనడా, జనవరి 31(నవతరం):** కెనడా, టొరంటోలో హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ 49వ వార్షికోత్సవ వేడుకలు, సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను చవిచూపించాయి. 1000 మంది కి పైగా ప్రవాస భారతీయులు పాల్గొన్న ఈ వార్షిక వేడుకలు మరియు సంక్రాంతి సంబరాలలో వంద మంది కళాకారులు సంగీతం, నృత్యం, వాయిద్యాలతో ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శనలు ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నాయి. ప్రదర్శనలు సాగుతున్నంత సేపు ప్రేక్షకులు కరతాళ ధ్వనులు చేశారు. హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ సభ్యులు ముగ్గురు యోగా, ధ్యానం, వాటి ఉపయోగాలను వివరించారు.ప్రేక్షకులను పది నిముషాల పాటు కళ్ళు మూసుకోమని అందరిచేత ధ్యానం చెయ్యించారు. ధ్యానం ముగిసిన వెంటనే హాల్ మొత్తం ప్రేక్షకుల చప్పట్లతో మార్మోగింది. పది నిముషాల ధ్యానంతో తమకు ఎంతో రిలాక్స్ గా ఉన్నట్లు, మనసు తేలిక అయినట్లు అనుబూతి పొందామని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కెనడా లోని హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ ప్రధాన నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, బిర్చ్‌మౌంట్ ఫ్రెండ్స్ క్లబ్(బీఎఫ్సీ), ఒంటారియో తెలుగు ఫౌండేషన్, దుర్హాం తెలుగు క్లబ్ సంస్థలు, ముఖ్యం గా సూర్య కొండేటి, మురళి రెడ్డి చెర్ల, వెంకట్, సర్దార్ ఖాన్ లు ఎంతో స్ఫూర్తినిచ్చారు.

అంబరాన్నంటిన హాట్ ఫుల్ నెస్ వార్షిక వేడుకలు

హార్ట్ ఫుల్ నెస్ సంబరాల నిర్వహణను తమ బుజస్కంధాలపై వేసుకుని కనుల పండువగా రక్తి కట్టించిన నిర్వాహకులు ప్రవాస భారతీయులైన విశ్వనాథన్ శ్రీనివాసన్, మోహన్ బోండా, సూర్య కొండేటి, మురళి రెడ్డిచర్ల, వెంకట్ చిలువేరు లను ఆయా సంస్థల సభ్యులు అభినందించారు. థార్న్‌హిల్, ఎంపీపీ లారా స్మిత్, ఎంపీపీ దీపక్ ఆనంద్, థోర్న్‌హిల్ ఎంపీ మెలిస్సా లాంట్స్‌మన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరయిన అతిధులందరికి నిర్వాహకులు చక్కటి ఆతిద్యం విందు ఏర్పాటు చేశారు. టొరంటో హార్ట్ ఫుల్ నెస్ నిర్వాహక కార్యదర్శకులు విశ్వనాథన్, మోహన్ బోండా మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ హృదయపూర్వక లక్ష్యం %--% నమ్మకం, సహనం, ప్రేమ, ఓర్పు, క్రమశిక్షణ, అంగీకారం వంటి మంచి లక్షణాలను పెంపొందించడంలో మన బావితరాలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని, మరిన్ని తెలుగు ఔన్నత్యాన్ని ఉన్నత స్థితికి పెంచే మంచి తెలుగు కార్యక్రమాలతో ముందుకు వస్తామని తెలిపారు.

# మెట్టుఖాన్ గూడలో భూ కబ్జా..!



**కుత్బుల్లాపూర్, జనవరి 31(నవతరం):** మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం డివిజన్ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 79 మెట్టుఖాన్ గూడ లో గల ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందని చెప్పుకోవచ్చు , ప్రభుత్వ పాఠశాల వెనక వున్న ప్రభుత్వ భూములు మాయం చేసే పనిలో నిమగ్నమయ్యారు కొందరు కబ్జాదారులు.మెట్టుఖాన్ గూడ లో ఈ భూములపై కొందరు అక్రమార్కుల కన్ను పడింది. దీంతో గత కొన్ని సంవత్సరాల నుండి ఎలాగోలా ఈ భూములను కబళించివేయాలనే పన్నాగం పన్నారు. దాంతో ఏం చేయాలో తెలియక గమ్మున ఉన్న వీరికి కొందరు అవినీతి అధికారులు తోడు కావటంతో గత సంవత్సర కాలం నుండి రెచ్చిపోయిన ఈ కబ్జాదారులు ఎన్నో ప్లాట్ లు అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఈ కబ్జా భాగోతంలో ఎవరెవరున్నారు. ఎంత మేర ప్రభుత్వ భూమిని మాయం చేశారు. కుత్బుల్లాపూర్ తాసిల్దార్ ఈ భూమిని సందర్శించారా లేదా అనేది ప్రశాంతంగా మారిందని చెప్పుకోవచ్చు రెవిన్యూ అధికారులకు మేనేజ్ చెయ్యని వారి కబ్జా రూములను, బెస్మెట్లు ను రాత్రికి రాత్రే కూల్చివేతలు చేస్తారనే మాట అందరికీ తెలిసిందే కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో గత సంవత్సరం నుండి కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ అధికారులు మర్చిపోయారా అనే విమర్శలు వెలువడుతున్నాయి.ఈ కబ్జాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గతంలోనే కొన్ని సంవత్సరాల క్రితం ఇక్కడి ప్రభుత్వ భూములపై కన్నేసిన ఓ కబ్జా ముఠా ప్రస్తుతం కొన్ని రూములో, బేస్మెంట్ లు అక్రమ నిర్మాణాలు చేసి తమ సత్తా చాటుకుంది. ఇదంతా కూడా స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియదా అంటే.. అంతా తెలుసంటున్నారు స్థానిక ప్రజలు. కబ్జాదారుల చేతిలో పావులుగా మారిన రెవెన్యూ అధికారులు నామమాత్రపు కూల్చివేతలు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు దండిగానే వున్నాయి

సామాన్య ప్రజలకు ఒక చట్టం, డబ్బులున్నవాడికో చట్టమా అంటూ మండిపడుతున్నారు ఇక్కడి జనం. కటిక పేదవాడు ప్రభుత్వ భూమిలో ఓ గుడిసె వేసుకుంటే సహించని రెవెన్యూ అధికారులు పట్టపగలు, అర్ధరాత్రిళ్ళు అనే తేడా లేకుండా రెవెన్యూ అధికారులను, జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం సవాలు చేస్తూ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా ఏమీ తెలియనట్లు నటిస్తున్న కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులపై అధికార పార్టీ నాయకుల పై పలు అనుమానాలు తావిస్తున్నాయి. అదే కాకుండా అక్కడ వెలుస్తున్న నిర్మాణాలను చూసి అటువైపు ఎవరైనా వెళ్లాలని ప్రయత్నిస్తే.. అక్కడ ఉన్న కొందరు ప్రైవేట్ గూండాలు 'మీరెవెరు, మీకేం కావాలి అని ఆరా తీస్తారు. వారికి అనుకూలంగా ఉండి సమాధానం చెప్తారు లేదంటే బెదిరిస్తారు. నోటరీ పేపర్లు రాసి ఇస్తాము' అంటూ అప్పటికే నిర్మించి ఉంచిన కొన్ని నిర్మాణాలను చూపిస్తారు. దీంతో సొంత ఇంటి కల వున్న మధ్యతరగతి ప్రజలు ఎంతోమంది వీరి ఉచ్చులో చిక్కుకుని మోసపోయారు. ఇక్కడి ప్లాట్ లను అమ్మడం ఒక వంతయితే.. అవే ప్లాట్ లను వేరేవారికి ఎక్కువ రేటుకు అమ్మి లక్షలు దండుకుంటారు.

స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడి ఇక్కడి ప్రభుత్వ భూములపై కన్నేసి, వాటిని ప్లాట్ లుగా విభజించి మొదటగా ఒక్కో ప్లాట్ ను లక్ష, రెండు లక్షల రూపాయలు అమ్ముకుంటారు. అవి ఉంటాయో, పోతాయో తెలియక ప్లాట్ లను కొనుక్కున్న అమాయకులు అందులో చిన్న చిన్న ఇండ్లను ఏర్పాటు చేసుకుని స్వంత ఇంటి కల నెరవేరిందనుకుంటారు. ఇంతలోనే రెవెన్యూ అధికారులు వచ్చి మీరు ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇండ్లను నిర్మించారు. వీటికి కూల్చేస్తాంమని చెప్తారు. ఏం జరుగుతుందో తెలుసుకునే లూపే అంతా అయిపోతుంది. దీంతో ఏం చేయాలో తూచక లబొదిబోమంటూ స్థానిక ప్రజా ప్రతినిధుల వద్దకు పరుగులు తీస్తారు. వారు కూడా ఏం చేయాలో తెలియక అధికారులకు ఫోన్లు చేసి కరెంటు మీటర్లు వచ్చిన ఇండ్లను కూల్చకండంటూ ఆదేశాలు జారీ చేస్తారు. దీంతో ఇక్కడి ప్రభుత్వ భూముల్లో ఒకటో రెండో ఇండ్లు నిలబడతాయి. కూల్చివేతల సమయంలో అక్కడ నుండి జారుకున్న కబ్జాదారులు మళ్ళీ అక్కడ ప్రత్యక్షమవుతారు. అంతే.. అమ్మకాలు మళ్ళీ మొదలవుతాయి. ఇప్పుడు మాత్రం లక్షా, రెండు లక్షలు కాకుండా అయిదు, ఆరు లక్షలకు ఒక ప్లాట్ అంటూ కొంత రేటు పెంచి ప్లాట్ లు అమ్ముకుంటారు. మళ్ళీ అదే తంతు కొనసాగుతుంది. ఇప్పుడు రెవెన్యూ అధికారులు ఒకడుగు ముందుకేసి వారివద్ద నుండి కొన్ని నోటరీ పత్రాలు సంపాదించి కొన్ని కేసులు నమోదు చేస్తారు. వీధి నిర్వహణలో భాగంగా కొద్ది భాగమూ, సగ భాగమో కొన్ని నిర్మాణాల కూల్చివేతలు చేస్తారు. ఇప్పటివరకు కేసులంటే భయపడిన కబ్జాదారులు కొందరు దళారులను ఆసరాగా చేసుకుని కొందరు అవినీతి అధికారులకు ఆశ చూపించి, మీకు కొన్ని ప్లాట్ లు ఇస్తాము, కొంత సైడ్ అమౌంట్ ఇస్తాము అంటూ ఆశ చూపిస్తారు. ఆశ కు రుచి మరిగిన అవినీతి అధికారులు వారి కబ్జాలను చూసీ చూడనట్టు పోతారు. వారి ఆఫర్ లను తిప్పికొట్టే అధికారులు తమ విదులు తాము నిర్వహిస్తారు. ఇలా కొన్ని రోజులు గడుస్తాయి. ఇక్కడి కబ్జాదారుల్లోనూ తెలివి పెరుగుతుంది. దీంతో ఎవరితో చెప్పించుకుంటే పనవుతుందో ఆలోచిస్తారు. అంతే.. దాని ఫలితమే ఇక్కడి అక్రమ నిర్మాణాలంటున్నారు స్థానిక ప్రజలు. ఈ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదులు చేస్తే సంబంధిత అధికారులు కొన్నింటికి నోటీసులు మాత్రమే చేస్తారు, ఆ నోటీసులు ఫైల్ చేసి ఉన్నతాధికారులకు పంపుతారు. దానితో ఈ కబ్జాదారులు బాగోతం ప్రశాంతం అవుతుంది గతంలో ఈ సర్వేనెంబర్ 79 ప్రభుత్వ భూమిలో ఓ ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. కాని దానిపక్కనే కబ్జా వీరికి కబ్జాలను సజావుగా సాగిస్తున్నారు.

తెరవనుకున్న కబ్జాదారుడు ఎవరు?-

ఈ అక్రమ కట్టడాలలో తెర వెనక ఉండి నడిపిస్తున్న ఆ కబ్జాదారుడు ఎవరాని పలు అనుమానాలు తాగిస్తున్నాయి. రెవెన్యూ అధికారులు సైతం ఈ రూములు పట్టపగలే కడుతున్న వాటిని వదిలేయడం వారిపై చర్యలు తీసుకోపోవడంలో అధికారుల పాత్ర ఎంతుందో అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకవైపు ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రభుత్వ పై స్థాయి అధికారులు పలుమార్లు సమావేశాలు పెట్టి చెప్పినప్పటికీ ఈ కబ్జాలు మాత్రం ఆగటం లేదనేది వాస్తవం.

ప్రభుత్వ భూములు కాపాడాలి

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని గుర్తించి, ఆ భూములను భవిష్యత్ తరాలకు ఉపయోగ పడేలా కాపాడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కబ్జాలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్టులు నమోదు చేసి మళ్ళీ ఎవరూ కూడా ప్రభుత్వ భూముల జోలికి రాకుండా లాండ్ ప్రొటెక్షన్ కమిటీ సైతం చర్యలు తీసుకోవాలని కొందరు సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

నవతరం

బుధవారం 01 ఫిబ్రవరి 2023

## ఆర్ఎస్పీకి వెంటనే క్షమాపణలు చెప్పాలి: ప్రియదర్శిని



నకిరేకల్, జనవరి 31(నవతరం): బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు. చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తక్షణమే క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్ఎస్పీపై లేని పోని ఆరోపణలు చేస్తే రాబోయే రోజుల్లో రాజకీయ సమాధి తప్పదని అన్నారు.

## సి సి రోడ్డు పనులును ప్రారంభించిన కార్పొరేటర్ సబియా గౌస్ఉద్దీన్



కూకట్ పల్లి, జనవరి 31(నవతరం): అల్లాపూర్ డివిజన్ పరిధి లో వివేకానంద నగర్ లో పర్యటించి మెయిన్ రోడ్ నుంచి కొత్త బ్రిడ్జి వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. బస్తీ ప్రజలకు రాకపోకులకు ఇబ్బంది లేకుండా త్వరగా సీసీ రోడ్డు పనులను నాణ్యమైన మెటీరియల్ తో పూర్తిచేయాలని అధికారులకి తెలియజేశారూఈ కార్యక్రమంలో డివిజన్ప్రెసిడెంట్, ఐలయ్య, జనరల్ సెక్రెటరీ పిల్లి తిరుపతి , మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ, బీఆర్ ఎస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కే శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మురళి, ప్రసాద్, రోశయ్య, మధు, కేశవరావు, వాసు, రమేష్, అమ్ములు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఓటమి భయంతోనే ప్రవీణ్ కుమార్ పై ఆరోపణలు

**బిజెపికి అసలైన "బి"టీమ్ బిఆర్ఎస్.**

**గువ్వలకు కెటిఆర్ స్క్రిప్ట్.**

**వెంకటేష్ చౌహాన్,అరుణ క్వీన్.**

**రాష్ట్ర అధికార ప్రతినిధులు,**

**బహుజన్ సమాజ్ పార్టీ.**




లక్డీకాపూల్/ హైదరాబాద్, జనవరి 31(నవతరం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బహుజన్ సమాజ్ పార్టీ బలపడడం చూసి,రాబోయే ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతామోనన్న భయంతోనే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై విషం కక్కుతున్నారని బిఎస్పి నాయకులు ఆరోపించారు.బిఎస్పి పార్టీ నాయకులు బి ఆర్ఎస్ పార్టీ నాయకుల వలే ఫాంహౌస్ లో బిజెపికి అమ్మకానికి పోలేదని,లిక్కర్ స్కాం చేసి అరెస్టు కాకుండా లోపాయికారి ఒప్పందం చేసుకోలేదని విమర్శించారు.బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు డా.వెంకటేష్ చౌహాన్,అరుణ క్వీన్ పాల్గొని మాట్లాడారు.ఏనాడు కూడా ఒక గురుకుల పాఠశాలకు వెళ్లి చూడకుండా,విషాహారం తిని అనారోగ్యబారిన పడిన విద్యార్థులను పట్టించుకోకుండా ఇపుడు గురుకులాల మాజీ సెక్రటరీ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అవినీతికి పాల్పడ్డారని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎస్పిగా ఉన్నప్పటి నుండి నేటి వరకు కేవలం పేద ప్రజల అభ్యున్నతి కోసమే పనిచేసిన నాయకుడు ప్రవీణ్ కుమార్ అని తెలిపారు.ఎన్ కౌంటర్ చేశారనే ఆరోపణలపై దమ్ముంటే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.పోలీసు డిపార్ట్ మెంట్,దర్యాప్తు సంస్థలు మీ చేతిలోనే ఉన్నాయని తెలిపారు.నక్సలైట్ ఎజెండానే టీఆర్ఎస్ ఎజెండా అని చెప్పి నకిలీ ఎన్ కౌంటర్ చేసి చంపింది మీరు కాదా అని ప్రశ్నించారు.ఎస్పిగా ఉన్నప్పుడు వేలాది మంది మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలిపారని,గురుకులాల సెక్రటరీగా లక్షల మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు.వేలాదిమంది విద్యార్థులు డాక్టర్లుగా,ఇంజనీర్లుగా,పైలెట్లు గా,ఎవరెస్ట్ ఎక్కిన విజేతలుగా తీర్చిదిద్దిన ఘనత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కే దక్కుతుందని,స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే ఈ విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా తెలిపారని గుర్తుచేశారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి ఇంటలిజెన్స్ రిపోర్టు ఇచ్చి తెలంగాణ రావడానికి కారణమయ్యారని తెలిపారు, బిఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ పుస్తకం చదివితే ఉద్యమ కాలంలో ప్రవీణ్ కుమార్ ఏం చేశారో అర్థమవుతుందని సూచించారు.బిజెపితో ఒప్పందం కుదుర్చుకుని,బిజెపి తెచ్చిన ప్రజా వ్యతిరేక బిల్లులకు మద్దతు తెలిపింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు.బిజెపి పార్టీని వెలుగులోకి తెచ్చిందే బిఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు.అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై,లిక్కర్ స్కాంలో భాగస్థులైన కవితపై చర్యలు తీసుకోలేదని స్పష్టం చేశారు.బిఎస్పి అధినేత్రి బెహన్ జి కుమారి మాయవతి మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని,19 సార్లు కెసిఆర్ మాయావతిని కలిశారని గుర్తు చేశారు.కె సిఆర్ ముఖ్యమంత్రి పీఠం మాయవతి భిక్షేనని తెలిపారు. అలాంటిది బిఆర్ఎస్ నాయకులు మాయవతి ని విమర్శించడం అత్యంత నీచమైన రాజకీయాలకు సాక్ష్యం అని తెలిపారు.దొరలు ఏం చెప్తే అది చేసే చెంచాలుగా కొందరు నాయకులు తయారయ్యారని,రాబోయే ఎన్నికల్లో మీరు ఎలా గెలుస్తారో మేం చూస్తామని సవాల్ విసిరారు.గువ్వల బాలరాజు కెటిఆర్ రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదివారని ఎద్దేవా చేశారు.దొరల దగ్గర చెంచాలుగా,బానిసలుగా పని చేస్తూ,ఫాం హౌస్ లో అమ్ముడుపోయిన గువ్వల బాలరాజు ఆత్మగౌరవం గురించి మాట్లాడడం విడ్డూరం అన్నారు.కోట్ల విలువైన ఆస్తులు,ఇసుక మాఫియా,రియల్ ఎస్టేట్ దందా గురించి రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.నీ ఇంట్లో కనీసం అంబేడ్కర్ ఫోటో కూడా ఉండదని,మహనీయుల గురించి మాట్లాడే హక్కు నీకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దమ్ముంటే బిఎస్పి నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన ఆరోపణలు నిరూపించాలని లేదంటే ముక్కు నేలకు రాసి,అమరవీరుల స్థూపం వద్ద క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.ప్రవీణ్ కుమార్ కు వస్తున్న ఆదరణ చూసి,సచివాలయానికి అంబేడ్కర్ పేరు,అంబేడ్కర్ విగ్రహం,దళిత బంధు వంటివి చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని,కానీ ప్రజలు మీ దొంగ రాజకీయాలను గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ఓడిస్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పసుపుల బాలస్వామి,సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు రుద్రవరం సునీల్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చాట్ల చిరంజీవి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

మణుగూరు, జనవరి 31, (నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్, కోటకట్ట, ఏరియా నందు సుమారు 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ. డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కొనియాడారు, సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు. పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే దృఢ సంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందఅన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నామని ఆయన అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇండ్లకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం జరుగుతుందని అన్నారు. పట్టణంలో ఆహ్లాదాన్ని పెంచే మినీ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణాన్ని మరింత సుందరీకరణ పట్టణంగా తీర్చిదిద్దుకుంటే భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం సాధ్యమవుతుంది అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఆసరా పెన్షన్, అమ్మ ఒడి, కెసిఆర్ కిట్టు, దళిత బందు, అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత



తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుంది అన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. మంత్రి కేటీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీల అభివృద్దే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుంది అన్నారు.

# ఇండియాలో ఇశ్రాలేయులు ప్రత్యక్షం

**భారతదేశంలో యూదుల సాంప్రదాయం**

**అతి ప్రాచీన కాలం నాటి సాంప్రదాయ పద్ధతిలో యూదుల కార్యక్రమాలు**

**మనిషిని చనిపోయిన తర్వాత శవంగా కాదు మనిషిని మనిషిగానే చూడాలనే యూదుల సంప్రదాయం**

**వారి పద్ధతులను చూసి ఆశ్చర్యచకితులవుతున్న ప్రజలు**

**వీరి విధానం ఒక వ్యక్తికో, ఒక దేశానికో ,ఒక మతానికో సంబంధించినది కాదని మనిషికి సృష్టికర్తకు మధ్య ఉన్న సంబంధమంటున్న విశ్వాసులు**



అశ్వరావుపేట, జనవరి 31 (నవతరం): ప్రపంచంలో అత్యంత పురాతన సాంప్రదాయాలను అవలంబించడంలో ఇజ్రాయిల్ ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన ఇండియాలో కూడా ఇజ్రాయిల్ ఆచార సాంప్రదాయాలు కట్టుబాట్లు ఒక నిబంధనతో కూడిన బంధంతో ఆలంబిస్తున్నారు. దీనికి సాక్ష్యం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం తొట్టి పంపు గ్రామంలో ఇజ్రాయేలీయుల ఆజ్ఞలు, న్యాయవిధులను నిష్టాగరిష్టలతో పాటించి, సృష్టికర్త లో నిద్రించిన కపిలవాయి అన్నపూర్ణమ్మ, ఆమె గత 30 సంవత్సరాలుగా చేస్తున్న భక్తికి నిదర్శనంగా ఈ కార్యక్రమం జరిగిందనే చెప్పొచ్చు. ఆమె తుది కార్యానికి రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి ఇశ్రాయేలీయులు ప్రత్యక్షమయ్యారు. సృష్టికర్త యొక్క నామంలో ఆమె అంత్యక్రియలకు అతి ప్రాచీన కాలం నుండి మన పితరులు అవలంబించిన మార్గంలో ఆయా కార్యక్రమాలను నిర్వహించడం, చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది. మనిషి చనిపోయిన తర్వాత శవంగా భావించే ఈ రోజుల్లో , దేహాన్ని అతి పవిత్రంగా సమాధికి పంపిన విధానం చాలా విచిత్రంగా, ఊహించని రీతిలో జరగడం విశేషం. ఈ కార్యక్రమం దూత డాక్టర్ నిత్యజీవి నాయుడు, అనుచరుడు అహీయా ద్వారా జరిగి పలువురిని ఆకర్షితం చేసింది. ఈ రోజుల్లో కూడా మన భారతదేశంలో అతి పురాతన కాలం లో జరిగిన మన పితరుల కట్టడలు ,న్యాయవిధులు ఇప్పటికీ జుయిష్ సాంప్రదాయాలను అనుసరిస్తున్న వారు ఉన్నారంటే చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఆమె అంత్యక్రియల్లో జూయిష్ వారి విధానం పలువురిని ఆశ్చర్య చెకితులను చేసింది. మనిషినే కాదు మనిషి దేహాన్ని కూడా ఇంతగా ప్రేమించి చక్కగా అలంకరించి, సమాధికి పంపే వీరి సాంప్రదాయాన్ని ప్రజలు కొనియాడుతున్నారు. నిజంగా మనిషికి సృష్టికర్తకు మధ్య సంబంధం ఏమిటో తెలిసేలా వారి పద్ధతులు పలువురిని ఆకర్షించాయి. ఇక వివరాల్లోకి వెళితే, ఈ ప్రపంచంలో యూదుల విధానాలు పద్ధతులు ఒక్క ఇశ్రాయేలు దేశంలోనే కాక మన ఇండియాలో కూడా అనుసరిస్తున్న వారి ఉనికి కనుగొనబడింది. నిజమేనా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను యూదులు అవలంబిస్తున్నట్లే కనిపిస్తోంది. మన ఇండియాలో కూడా అతి ప్రాచీన కాలంలో మన పూర్వీకులు అనుభవించిన విధానాలు మనకు అంతగా తెలియకపోవచ్చు, కానీ ఈ జ్యూయిష్ ప్రజల విధానం 90% మన భారతీయుల పూర్వ సాంప్రదాయాలకు అనుగుణంగా కనిపిస్తుండటం విశేషం. ఒక స్త్రీ అంత్యక్రియల విషయంలో వారి పద్ధతులు అతి ప్రాచీన కాలం నాటి మన ఇండియాలోనీ మన పూర్వీకుల విధానాన్ని పోలి ఉండడంతో చుట్టుపక్కల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఈ విధానాన్ని భారతదేశంలో అదీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కనిపించడం విశేషం. కేవలం మనిషి పుట్టినది మొదలు చనిపోయే వరకు సృష్టికర్తపై ఆధారపడి జీవించే ప్రక్రియలో వీరి జీవనశైలి మనకు కనిపిస్తోంది. ఈ జ్యూయిష్ సాంప్రదాయాలను అనుసరించే ప్రజల జాడ ఆంధ్ర తెలంగాణలో ఏ ఏ ప్రాంతాలలో ఉందో ఇక తెలుసుకొని అనుసరిస్తే మనిషి శరీరంతో పాటు ఆత్మకు కూడా రక్షణ కలగడానికి నూటికి నూరుపాళ్ళు అవకాశం ఉన్నట్లు అక్కడ ప్రజలు ఏకకంఠంతో చెబుతున్నారు. ఎందుకంటే అంత్యక్రియల్లో వారు ప్రదర్శించిన పద్ధతులు చాలా అద్భుతంగా కనిపించడంతో గొప్పగా చెప్పుకోక తప్పడం లేదు.

## చైన్ స్నాచర్ అరెస్టు

మదనపల్లె: అంతర్ జిల్లా చైన్ స్నాచర్ ను అన్నమయ్య జిల్లా మదనపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాంజనేయులు అరెస్టు చూపారు. వివిధ జిల్లాల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితున్ని నిమ్మనపల్లి మండలం కొండయ్యగారిపల్లె పంచాయతీ కొమ్మిరెడ్డిగారిపల్లె వద్ద వాహనాల తనిఖీలో భాగంగా, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతనితో పాటు ఉన్న మరో నిందితుడు పరారీ అయినట్లు వివరించారు. అనంతపురం జిల్లా గుంతకల్లు, గంగాభవాని నగర్ కు చెందిన జాకీర్ హుస్సేన్ కుమారుడు షేక్ ముస్లిం వాల్మీకిపురంలో వివాహం చేసుకున్నాడన్నారు. సమీప ప్రాంతాల్లోని మరో నిందితులతో కలిసి పలుచోట్ల గొలుసు దొంగతనాలకు పాల్పడ్డుతున్నట్లు తెలిపారు. నిందితులపై పలు పోలీస్ స్టేషన్లలో దాదాపు 22 కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితుని వద్ద నుంచి 82 గ్రాముల బంగారు చైన్లు రికవరీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మనపల్లె ఎస్సై ఫాతిమా ఉన్నారు.

## నిరాహార దీక్ష చేపట్టనున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి


**–హాస్టల్ వర్కర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

**–కృతజ్ఞతలు తెలిపిన సీఐటీయూ**



భద్రాచలం, జనవరి 31, (నవతరం): గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, పీఎంహెచ్ హాస్టల్ యందు పనిచేస్తున్న డైలీ వేజ్, ఔట్ సోర్సింగ్ కార్మికుల బకాయి వేతనాలు విడుదల చేయాలని గత కొంతకాలంగా సిఐటియు ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్లు ఆందోళన ,పోరాటాలు నిర్వహిస్తున్నారు. జనవరి మూడో తేదీ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరవధిక సమ్మె కూడా ఔట్ సో ర్సింగ్ కార్మికులు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు చేస్తున్న పోరాటం పట్ల ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవటాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది. మూడో తేదీ నుంచి జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో తమ సమస్యలను ప్రస్తావించాలని, తమ డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్లు టీచర్స్ ఎమ్మెల్సీ  అలుగుబెల్లి నర్సిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. దానీపై స్పందించిన ఎంఎల్సి నర్సిరెడ్డి గిరిజన సంక్షేమ విద్యారంగానికి తమ శ్రమ ద్వారా సేవలందిస్తున్న హాస్టల్ వర్కర్ల వేతనాల సమస్యను పరిష్కరించాలని  డిమాండ్ చేస్తూ  ఫిబ్రవరి 2వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు నిరాహార దీక్ష చేయటానికి సిద్ధమయ్యారు. కార్మికులు ఈ వివిద రూపాల్లో పోరాటాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం మూలంగానే ఎమ్మెల్సీగా కార్మికుల పక్షాన నర్సిరెడ్డి నిరాహార దీక్ష చేస్తున్నట్లు సిఐటియు అనుబంధ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే బ్రహ్మాచారి, ఏ హీరాలాల్ తెలిపారు. రెండవ తేదీన హైదరాబాదులో జరిగే నిరాహార దీక్షలో జిల్లా నుండి ఔట్ సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. 9 కోట్ల15లక్షల రూపాయలకు సంబంధించిన ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు చెక్కు జనవరి 4వ తేదీ నుంచి ఆర్థిక శాఖ వద్ద ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిందని సిఐటియు తెలిపింది. 39 నెలలుగా ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు లేవని తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారి వేతనాలు చెల్లింపు పై ప్రభుత్వం ఆంక్షలు విధించడం అన్యాయమని పేర్కొన్నారు. డైలీ వేజ్ కార్మికుల వేతనాలకు సంబంధించి 13 కోట్ల 65 లక్షల రూపాయలు విడుదల చేసినప్పటికీ 020 పద్దు ద్వారా వేతనాల చెల్లింపులపై ఈ కుబేర్ సిస్టంలో ఆర్థిక శాఖ ఫ్రీజింగ్ విధించిందని తక్షణమే ఈ ఫ్రీజింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. వేతనాల సమస్యను పరిష్కారం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద అనేకసార్లు ధర్నాలు నిర్వహించామని సిఐటీయు తెలిపింది. గిరిజన సంక్షేమ శాఖ ,ఆర్థిక శాఖ ,పట్టణాభివృద్ధి శాఖ తదితర మంత్రులకు వినతి పత్రాలు అందజేశామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదుగురు ఎమ్మెల్యేలకు వేతనాల సమస్యల పరిష్కరించండని వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని సిఐటియు నేతలు పేర్కొన్నారు. ప్రభుత్వం కార్మికుల వేతనాలు చెల్లింపులు తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని అందువల్లనే పోరాటాన్ని ఉధృతం చేయవలసి వచ్చిందని సిఐటియు పేర్కొన్నది. గిరిజన కార్మికుల తరపున నిరాహార దీక్ష చేయడంతో పాటు వేతనాల సమస్యను శాసనమండలిలో ప్రస్తావించేందుకు సిద్ధమైన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కృతజ్ఞతలు తెలియజేసింది. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాదిరిగానే జిల్లాలోని మిగిలిన ఎమ్మెల్యేలు అందరూ స్పందించాలని మూడవ తేదీ నుండి జరిగే శాసనసభ సమావేశాల్లో హాస్టల్ వర్కర్ల సమస్యల పైన ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బకాయి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లాలోని ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు హాస్టల్ వర్కర్స్ తరపున సిఐటియు విజ్ఞప్తి చేసింది.

## తోటమాలి కార్మికుల వేతనాలు పెంచండి



శ్రీశైలం, జనవరి 31(నవతరం): శ్రీశైల దేవస్థానం దేవస్థానం కార్యాలయంలో ఈవో లావణ్య, శాంతి నిలయం, కాటేజీలో టెస్ట్ బోర్డ్ చైర్మన్, రెడ్డి చక్రపాణి రెడ్డి కి ట్రస్ట్ బోర్డు నెంబర్లకి తోటమాలి కాంట్రాక్ట్ లేబర్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రీశైలం దేవస్థానంలో పనిచేస్తున్న తోటమాలి కాంట్రాక్ట్ కార్మికులు కార్తికే ఏజెన్సీ నందు దాదాపు 80 మంది కార్మికులు తోటమాలిన గా పని చేస్తున్నారని వారికి కేవలం ఎనిమిది ఎనిమిది ఇస్తున్నారని, ఒకే టెండర్ పాడిన వీరు రెండు రకాల జీతాలు ఇవ్వడం బాధాకరమని, భద్రత లేదని, కనీస వేతన చట్టం ఇక్కడ అమలు కావట్లేదని, కొంతమంది కార్మికులు 10 నుండి 15 సంవత్సరాల పనిచేస్తున్నారని, వారికి వివరించడం జరిగింది.అనంతరం స్పందించిన వారు%“%మీరు చెప్పిన విషయాల మీద మీటింగ్ లో మాట్లాడి జీతాలు పెంచలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవల కాలంలో భారీగా నిత్యావసర ధరలు పెరిగాయని, ధరలకు అనుకూలంగా జీతాలు పెంచాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కార్మికులందరికీ పని భద్రత కల్పించాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి తోటమాలి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గోపాల్, శీను, మల్లేష్, రాజు నాయక్, లింగం కాసులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, జనవరి 31(నవతరం): సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నాయక్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి 18 వ వార్షికోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి ఆశీస్సులు తీసుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలంతా అమ్మ వారి చల్లని దీవెనలతో సుబిక్షింగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ ప్రసాద్, బొబ్బ రంగారావు గోపాల్ రెడ్డి, ఏవి శేషాచారి, మల్లారెడ్డి బిజెపి నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి మాల్యాద్రి,పిన్నమనేని వెంకటేశ్వరరావు,కుమ్మరి శంకర్, ఏసుబాబు, సురేష్ నాయుడు,మల్లేష్ గౌడ్,వల్లూరి ప్రసాద్, చైతన్య లక్ష్మణ్,శ్రీనివాస్ గుప్త,కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# పర్యటకులకు బంపర్ ఆఫర్

### దేశ విదేశీ టూరిస్టులకు అద్భుతమైన ప్యాకేజీలు అందిస్తున్న ఆర్.వి టూర్స్ అండ్ ట్రావెల్స్

కూకట్ పల్లి జనవరి 31(నవతరం) : వేసవి సెలవులు రాగానే రొటీన్ లైఫ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టేసి కుటుంబంతో కలిసి విహారయాత్రలో ఉల్లాసంగా గడపాలనుకుంటారు. ఏడాదంతా పడిన శ్రమను మర్చిపోవడానికి ప్రకృతి ఎదలో ఒదిగిపోయి సేదతీరాలనుకుంటారు. పార్కులు, పార్టీలు, సినిమాలు, రిసార్టులకు భిన్నంగా సెలవులను బట్టి జాతీయ, అంతర్జాతీయ యాత్రలు చేయాలనుకుంటారు. ఈ ఆలోచన గలవారందరినీ దృష్టిలో పెట్టుకుని తెలుగు వారి ఆత్మీయ ట్రావెల్స్ అర్.వి టూర్స్ %--% ట్రావెల్స్ కూకట్‌పల్లి ప్రధాన కార్యాలయంగా యాత్రికుల క్షేమమే ప్రధాన లక్ష్యంగా యాత్రికుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించింది. యాత్రికులకు అనువైన ప్యాకేజీలు అందిస్తూ, చక్కగా సేదతీరేలా ప్రణాళికలను సిద్ధం చేశారు.దేశంలోని అన్ని పర్యాటక ప్రాంతాలకు వచ్చే వేసవి కాలంలో విపరీతమైన రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్వి.టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ట్రావెల్ ఎక్స్పో 2023 శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ సంవత్సరం ప్రత్యేకంగా పావన గంగా నది పుష్కరాలు, దేశ ఆధ్యాత్మిక యాత్రలు చార్‌ధామ్ ఇవి రెండూ ముందుగానే ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పర్యాటకుల కోరిక మేరకు ట్రావెల్ ఎక్స్పో 2023 ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తున్నట్లు ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత ఆర్.వి రమణ తెలిపారు. ఇవే కాకుండా వేసవితాపాన్ని తట్టుకోవడానికి థాయిలాండ్ లోని ప్రముఖ ఎయిర్లైన్స్ సంస్థ ఎన్. ఓకే ఎయిర్లైన్స్



వారు ఫిబ్రవరి 22న హైదరాబాదు నుండి ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పిస్తూ పర్యాటకులకు అతి తక్కువ ధరల్లో థాయిలాండ్ సందర్శించే అవకాశం కల్పిస్తున్న మూలంగా కేవలం 31999 రూపాయలకే బ్యాంకాక్ టూర్ ని ఫ్లైట్స్ భోజనం వసతి తో మొదలైన అన్ని సౌకర్యాలతో అందిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు దేశంలో ఒకేసారి చార్ధామ్ యాత్ర గంగపుష్కరాలకు స్పెషల్ యాత్రలు అమర్నాథ్, కైలాసం మానస సరోవరం, మనాలి, కర్ణాటక, కాశి గయ ప్రయాగ, గుజరాత్, సిమ్లా, కాశ్మీర్ శ్రీనగర్, కాశీ మొదలైన యాత్రలతో పాటు అంతర్జాతీయ యాత్రల ప్యాకేజీలనూ అందిస్తోంది. బ్యాంకాక్, పట్టాయ, సింగపూర్, మలేషియా, దుబాయ్, బాకు, అల్మట్టి,గాంగ్టక్ డార్జీలింగ్ లాంటి విహారయాత్రలకు భారీ డిస్కౌంట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి 7032666921

# సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి

### -141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ డిఎస్పి సోంజిత్ భగత్

చర్ల, జనవరి 31,(నవతరం): 141సిఆర్పిఎఫ్ బెటాలియన్ కమాండెంట్ శ్రీ ప్రశాంత్ దర్, అడిషనల్ కమాండెంట్ శ్రీ కమల్ వీర్ యాదవ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్, ఓఎస్డి శ్రీ సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ల ఆదేశాల మేరకు చర్ల మండలం కొండవాయి ఆదివాసి గ్రామంలో 141 బెటాలియన్ సిబ్బంది, చర్ల పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండవాయి గ్రామంలో ఉన్న 280 మంది ఆదివాసీ ప్రజలకు అవసరమైన దుప్పట్లు, దోమతెరలు, సోలార్ లైట్లు, యువకులకు టీ షర్టులు, మహిళలకు చీరలు, మగవారికి అవసరమైన లుంగీలు, షర్టులను ఉచితంగా అందజేయడం జరిగింది. 141సిఆర్పిఎఫ్ బెటాలియన్ డిఎస్పి సోంజిత్ భగత్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీల సంక్షేమం గురించి సిఆర్పిఎఫ్ ఎప్పుడూ కృషి చేస్తుందని అలాగే స్థానిక పోలీసుల సహకారంతో ఆదివాసి గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తూ వారికి అవసరమైన నిత్యవసరాలు ఇతర సామాగ్రి అందించడంతోపాటు అనేక వైద్య సదుపాయాలను ఉచితంగా కల్పిస్తూ ఆదివాసీల సంక్షేమంపై కృషి చేస్తున్నామని, ప్రజలందరూ ప్రభుత్వపరంగా పోలీస్ శాఖ పరంగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గుర్తిస్తూ సంఘవిద్రోహశక్తులకు అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని, ఆదివాసీలు తమ పిల్లల చదువు, భవిష్యత్తుపై దృష్టి సారించాలని తెలిపినారు. చర్ల సిఐ బి.అశోక్, చర్ల ఎస్ఐ టి.వెంకటప్పయ్య, సిఆర్పిఎఫ్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.






## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

### జిల్లా ఎస్పీ భాస్కర్

జగిత్యాల, జనవరి 31
శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా అని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రం లోని డిపివో కార్యాలయంలో మంగళవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ 2021 ప్రతినిధులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ భాస్కర్ కు పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు పోలీసులకు మీడియా సహకరించాలని కోరారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితుల పక్షాన నిలుస్తామని, వారికి న్యాయం జరిగేలా పారదర్శకంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరునగరి శ్రీనివాస్, ప్రతినిధులు గుండెటి రాజు, గుర్రం చంద్ర శేఖర్, ఆముధ లింగారెడ్డి పాల్గొన్నారు.

# జోగులాంబ ఆలయ అభివృద్ధికి సహకరించండి

### బండి సంజయ్ ను కలిసిన దేవస్థానం చైర్మన్ ఈవో



అలంపూర్ / హైదరాబాద్, జనవరి 31(నవతరం): తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతన్న అలంపురం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర మరియు నవబ్రహ్మ ఆలయాల అభివృద్ధికి కేంద్ర పురాతత్వ శాఖ వారి నుండి సహకారం అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరుతూ దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈవో పురంధర్ కుమార్ హైదరాబాదులో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను కలిశారు. ఈ సందర్భంగా దేవస్థానం తరపున బండి సంజయ్ కు వినతి పత్రం అందజేశారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన అలంపురం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలకు పర్యాటకుల తాకిడి అధికమైందన్నారు. ఆలయాలను దర్శించుకున్న భక్తులకు అన్నదానం చేసేందుకు దేవస్థానంకు దగ్గర తగిన ఆర్థిక వనరులు మరియు దాతల సహకారం ఉన్నప్పటికీ , అక్కడ భక్తుల సంఖ్యకు తగ్గట్టు అన్నదాన భవన నిర్మాణానికి తగిన స్థలాన్ని ఇచ్చేందుకు కేంద్ర పురాతత్వ శాఖ అధికారులు నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎంపి నిధుల నుండి దేవస్థానం ప్రాంగణంలో రెండు హైమాక్స్ లైట్లు ఇచ్చినప్పటికీ ఈ లైట్లు ఇక్కడ పెట్టేందుకు కేంద్ర పురాతత్వ శాఖ అధికారులు అభ్యంతరం చెబుతున్నారని బండి సంజయ్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ ఆలయంలో అన్నదాన సత్ర నిర్మాణానికి అలాగే ఇతరత్రా నిర్మాణాలకు అవసరమైన స్థలం ఉన్నప్పటికీ, ఇక్కడ కేంద్ర పురాతత్వ శాఖ నిబంధనలు అభివృద్ధి పనులకు అడ్డువస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుష్కర ఘాటు ముందున్న ఖాళీ స్థలంలో అన్నదాన భవన సత్ర నిర్మాణానికి అనువైన స్థలం ఉన్నాదని. ఈ స్థలంలో భవన నిర్మాణం జరిగితే ప్రతిరోజు 500 నుండి 600 మందికి అన్నదానం చేసేందుకు దేవస్థానం మరియు దాతలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఖాళీగా పిచ్చి మొక్కలతో పెరిగినఈ స్థలాన్ని దేవాదాయ శాఖకు అప్పగిస్తే అక్కడ పురాతత్వ శాఖ నిబంధనలకు అనుగుణంగానే అధునాతనమైన పరిజ్ఞానంతో తాత్కాలిక షెడ్డు నిర్మాణం చేసి భక్త యాత్రికుల ఆకలి దప్పికలు తీరుస్తామని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయం తరహాలో మిగిలిన ఎనిమిది ఆలయాలు (నవబ్రహ్మాలయాలు) దేవాదాయ శాఖకు అప్పచెపితే అక్కడ కూడా జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయం తరహాలో అర్చకులు సిబ్బందిని ఏర్పాటు చేసి నిత్య పూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక శోభను తీసుకొస్తామని బండి సంజయ్ ని కోరారు. అలంపురం ఆలయాల అభివృద్ధికి ఇటు స్థానికులు అటు రాష్ట్ర ప్రభుత్వం మరోవైపు దాతలు అందరు కూడా సిద్ధంగా ఉన్నప్పటికీ కేవలం పురాతత్వ శాఖ నిబంధనలు అడ్డు తగులుతున్న కారణంగా ఈ ఆలయాలు భక్త యాత్రికుల సౌకర్యాల లేమి కి గురవుతూ అభివృద్ధికి దూరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని కర్ణాటక ఇతర కొన్ని రాష్ట్రాల్లో కేంద్ర పురాతత్వ శాఖ పరిధిలో ఉన్న కొన్ని ఆలయాలకు నిబంధనలో సడలింపు ఇచ్చిన విధంగా అలంపురం ఆలయాన్ని కూడా కేంద్ర పురాతత్వ శాఖ నిబంధనల నుండి కొన్ని సడలింపులు ఇచ్చి ఆలయ అభివృద్ధికి మరియు స్థానికంగా ఉన్న చిరు వ్యాపారుల జీవనాదారానికి సహకారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ ఉన్నారు.

# 24 గంటల కరెంటు ఉత్తమాటేనా...

### - బీజేపీ నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

పెద్దపల్లి: వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఉత్తమాటేనా అని బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ సరఫరా ఉత్తమాటగా మిగిలి పోయిందన్నారు. జిల్లాలో త్రిఫేజ్ విద్యుత్ సరఫరా అంతరాయంపై సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దేశమంతా ఉచిత విద్యుత్, రైతుబంధు పథకాల అమలు చేస్తామని అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపు కుంటున్నారని ప్రభుత్వం చెప్పుతున్న దానికి చేసేదానికి పొంతన లేకుండా పోయింద న్నారు. అన్నదాతలు ఆర్థిక సమస్యల తో ఒక పక్క ఆత్మ హత్యలు చేసుకుంటే, ఫామ్ హౌస్ లో పడుకోని దొర కలలు కంటున్నారని ఏద్దేవా చేశారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో ప్రజలపై ఏసీడీ పేరుతో అదనపు భారం మోపారన్నారు. ఇంత జరుగు తున్నా ఎమ్మెల్యే అన్నదాతల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వేసవి ప్రారంభానికి ముందే పరిస్థితులు ఇలా ఉంటే వేసవిలో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. రైతులు త్రిఫేజ్ కరెంట్ కోసం ఉదయం నుంచి రాత్రి వరకు ఎదురుచూసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అధికారులు విద్యుత్ సరఫరాపై కచ్చితమైన షెడ్యుల్‌ను ప్రకటించక పోవడంతో అన్నదాతలు అయోమయా నికి గురవుతున్నారని, అసలు అధికారులకే విద్యుత్ సరఫరాపై స్పష్టత లేనట్లు కనిపిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని చెబుతున్నా, ఎమ్మెల్యే, అధికారులు ఎందుకు స్పందించడం లేదో చెప్పాలంటూ ప్రశ్నించారు. విద్యుత్ కోతలపై ఇప్పటికైనా ఎమ్మెల్యే అన్నదాతలు, ప్రతి పక్షాలు రోడెక్కి ఆందోళనలు చేపట్టక ముందే త్రీఫేస్ విద్యుత్ సరఫరా జరిగేలా చొరవ చూపాల ని, సమస్య జటిలం కాకముందే చర్యలు చేపట్టాలని లేదంటే ఆందోళనలు తప్పవని సురేష్ రెడ్డి హెచ్చరించారు. అలాగే పెద్దపల్లి మున్సిపాలిటీలో సరైన త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కమాన్ నుండి నిర్మిస్తున్న నూతన రోడ్డులో పైపులు పలిగి రొడ్డపైకి నీరొచ్చినా పట్టించుకొనె నాధుడే లేడని, ఎమ్మెల్యే అభివృద్ధి సోయి లేకుండా తన స్వంత పనులను చక్కబెట్టుకొంటున్నాడని ఇకనైనా పద్దతి మార్చుకో వాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మెలుగురి రాజవీరు, మోర మనోహార్, లింగంపల్లి కరుణాకర్, సయ్యద్ ఫయాజ్, వునుకొండ భూమయ్య,ఐద తిరుపతి, గంగుల సతీష్, మొసంపల్లి శ్రీధర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ పైప్లైన్లను ప్రారంభించిన కార్పొరేటర్



కుత్బుల్లాపూర్, జనవరి 31(నవతరం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్, జగద్గిరినగర్ ప్రాంతాలలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్తగా వేసినటువంటి మిషన్ భగీరథ మంజీరా పైపులైన్లను స్థానిక కార్పొరేటర్ కోలుకుల జగన్ ప్రారంభించారు. బస్తీలలో కార్పొరేటర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరినారు. ఈ కార్యక్రమంలో సోమయ్య నగర్ అధ్యక్షులు యాదగిరి, విట్టల్ ముదిరాజ్, నరసింహారెడ్డి, మనోజ్, ఇంద్ర గౌడ్, వరలక్ష్మి, శాంతమ్మ, రాజు, చిన్న, ప్రకాష్, సత్తిరెడ్డి, రామ్ శెట్టి, ప్రభాకర్, నర్సింగ్ గౌడ్, విగ్నేష్, సత్యం చారి, అంజి, రమేష్, కార్తీక్, సురేష్, మరియు వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ రిజ్వాన్, జిహెచ్ఎంసి ఏఈ తిరుపతి, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కలిసిన ప్రజలు



మేడ్చల్ జిల్లా బ్యూరో, జనవరి 31(నవతరం): మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా వివిధ శుభకార్యాలకు హాజరు కావాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.